**91.** The ratio of a side and altitude of an equilateral triangle is .............

ఒక సమబాహు త్రిభుజం యొక్క భుజం మరియు ఉన్నతుల నిష్పత్తి .............

(1) $2:1$ (2) $1:2$

(3) $2:\sqrt{3}$ (4) $\sqrt{3}:1$

**92.** On some amount, if the simple interest payable at the end of 4 years is equal to 3/5th of the principal amount, then the percentage of interest is ...........

కొంత సొమ్ముపై 4 సంవత్సరముల చివర చెల్లించవలసిన బారువడ్డీ, ఆ సొమ్ములో 3/5 వ వంతుకు సమానమైతే వడ్డీశాతము .............

(1) 12 (2) $12\frac{1}{2}$

(3) $13\frac{1}{3}$ (4) 15

**93.** The simplified form of $\dfrac{x^{-1}-y^{-1}}{x^{-2}-y^{-2}}$ is ....

$\dfrac{x^{-1}-y^{-1}}{x^{-2}-y^{-2}}$ యొక్క సూక్ష్మీకరణ రూపము .......

(1) $\dfrac{xy}{x-y}$ (2) $\dfrac{xy}{x+y}$

(3) $\dfrac{x+y}{xy}$ (4) $\dfrac{y-x}{xy}$

**94.** In a parallelogram, the difference between opposite angles is ..............

సమాంతర చతుర్భుజములో ఎదుటి కోణాల మధ్య భేదము .......

(1) $100^0$ (2) $0^0$

(3) $90^0$ (4) $180^0$

**95.** Which one of the following statements is true?

క్రింది వాటిలో సత్య ప్రవచనము ...........

(1) $\sqrt{5}\times\sqrt{125}=25$

(2) $\sqrt{4}\times\sqrt{25}=\sqrt{10}$

(3) $\sqrt{4}+\sqrt{9}=13$

(4) $\sqrt{16}-\sqrt{9}=\sqrt{7}$

**96.** The circumference of a circle and perimeter of a square are equal. If the side of a square is 11 cm then the area of a semicircle in sq.cm. is .....

ఒక వృత్త పరిధి మరియు చతురస్రము యొక్క చుట్టు కొలతలు సమానము. చతురస్రము యొక్క భుజము 11 సెం.మీ. అయితే అర్ధ వృత్త వైశాల్యము (చ.సెం.మీ.) .............

(1) 33 (2) 77 (3) 11 (4) 22

**97.** A train travels 36 km in the first half hour and 90 km in next half hour and 108 km in next one hour. The average speed of the train in km/hr is ............

ఒక రైలు మొదటి అర్ధగంటలో 36 కి.మీ. తరువాతి అర్ధగంటలో 90 కి.మీ. మరియు తరువాతి గంటలో 108 కి.మీ. ప్రయాణం చేసిన దాని సరాసరి వేగము (కి.మీ./గంట)

(1) 117 (2) 142 (3) 52 (4) 109

**98.** Simplified value of $x^{\frac{b-c}{bc}}.x^{\frac{c-a}{ca}}.x^{\frac{a-b}{ab}}$

$x^{\frac{b-c}{bc}}.x^{\frac{c-a}{ca}}.x^{\frac{a-b}{ab}}$ యొక్క సూక్ష్మీకరణ విలువ

(1) $x$ (2) $x^3$ (3) 0 (4) 1

**99.** Three cubes of sides 6 cm, 8 cm and 1 cm are melted to form a new cube. The side of the new cube in cm is .......

6 సెం.మీ., 8 సెం.మీ., 1 సెం.మీ. భుజాలు గల మూడు ఘనములను కరిగించి కొత్త ఘనము తయారు చేసిన, ఆ కొత్త ఘనము యొక్క భుజము (సెం.మీ.లో) .......

(1) 7 (2) 11 (3) 9 (4) 8

**100.** The point that satisfies the inequation $4x+3y>12$ is ............

$4x+3y>12$ అనే సమీ అసమీకరణమును తృప్తి పరచు బిందువు .......

(1) $(2,1)$ (2) $(3,1)$

(3) $(-3,1)$ (4) $(3,-1)$

**101.** Identify the pair of equal sets in the following :

(A) {$x$ | $x$ is a letter in OFFICER}; {$x$ | $x$ is a letter in PROFESSOR}.

(B) {$x$ | $x$ is a letter in FLOWER}; {$x$ | $x$ is a letter in FOLLOWER}.

(C) {$x$ | $x$ is a letter in JUNGLE}; {$x$ | $x$ is a letter in FOREST}.

(D) {$x$ | $x$ is a letter in COMMON}; {$x$ | $x$ is a letter in COLUMN}.

క్రింది వానిలో సమ సమితుల జత

(A) {$x$ | $x$ అనేది OFFICER అను పదంలోని అక్షరము}; {$x$ | $x$ అనేది PROFESSOR అను పదంలోని అక్షరము}.

(B) {$x$ | $x$ అనేది FLOWER అను పదంలోని అక్షరము}; {$x$ | $x$ అనేది FOLLOWER అను పదంలోని అక్షరము}.

(C) {$x$ | $x$ అనేది JUNGLE అను పదంలోని అక్షరము}; {$x$ | $x$ అనేది FOREST అను పదంలోని అక్షరము}.

(D) {$x$ | $x$ అనేది COMMON అను పదంలోని అక్షరము}; {$x$ | $x$ అనేది COLUMN అను పదంలోని అక్షరము}.

(1) C (2) A
(3) D (4) B

**102.** In classes 15 – 18, 19 – 22, 23 – 26, .........., the lower limit of the class interval 19 – 22 is .........

15 – 18, 19 – 22, 23 – 26 తరగతులలోని 19 – 22 తరగతి యొక్క దిగువ అవధి .........

(1) 18.5
(2) 22.5
(3) 19
(4) 20.5

**103.** The length of a rectangle is 12 m and its diagonal is 15 m. Its breadth in meters is ..............

(1) 7 (2) 6
(3) 8 (4) 9

ఒక దీర్ఘ చతురస్రము యొక్క పొడవు 12 మీ. మరియు దాని కర్ణము 15 మీ. అయిన దాని వెడల్పు (మీటర్లలో)

(1) 7 (2) 6
(3) 8 (4) 9

**104.** The value of $\dfrac{1}{1+\dfrac{1}{1+\frac{1}{9}}}$ is .........

$\dfrac{1}{1+\dfrac{1}{1+\frac{1}{9}}}$ యొక్క సూక్ష్మీకరణ రూపం .........

(1) $1\frac{1}{9}$ (2) $2\frac{9}{10}$

(3) $\dfrac{10}{19}$ (4) $1\frac{10}{19}$

**105.** In a school, the ratio of boys and girls is 4 : 5. If 100 girls left the school, the ratio becomes 6 : 7. Then the number of boys in the school is ...

ఒక పాఠశాలలో బాలురు మరియు బాలికల నిష్పత్తి 4 : 5. పాఠశాల నుండి 100 మంది బాలికలు వెళ్ళిన తరువాత వారి నిష్పత్తి 6 : 7 గ మారిన, పాఠశాలలోని బాలుర సంఖ్య .........

(1) 1400 (2) 1500
(3) 1200 (4) 1300

**106.** Identify the number which is not a prime number from the following.

ఈ క్రింది వాటిలో ప్రధానసంఖ్య కాని దానిని గుర్తించుము

(1) 71 (2) 91
(3) 31 (4) 61

**107.** If each exterior angle of a regular polygon is $120^0$, then the number of sides are ............

ఒక క్రమ బహుభుజి యొక్క ఒక్కొక్క బాహ్యకోణము $120^0$ లు అయిన దాని భుజాల సంఖ్య

(1) 5 (2) 6

(3) 4 (4) 3

**108.** If the perimeter of a triangle is $5y+2z$ and its two sides are $2y+3z$ and $z-y$, then the third side is .........

ఒక త్రిభుజము యొక్క చుట్టుకొలత $5y+2z$ మరియు రెండు భుజములు $2y+3z$ మరియు $z-y$ అయిన మూడవ భుజము .........

(1) $5y-2z$ (2) $4y-2z$

(3) $5y+6z$ (4) $5y-6z$

**109.** If 92 $x$ 389 is exactly divisible by 11, then the value of $x$ is ..........

92 $x$ 389 అనుసంఖ్య 11 చే నిశ్శేషంగా భాగింపబడిన $x$ విలువ .........

(1) 8 (2) 7

(3) 5 (4) 6

**110.** A shirt is sold for Rs. 442 after giving a discount of 15% on the marked price. The amount of discount in rupees is .......

ప్రకటన వెలపై 15% రుసుము ఇచ్చి ఒక చొక్కాను 442 రూపాయలకు అమ్మిన రుసుము (రూపాయలలో) .........

(1) 87 (2) 66

(3) 52 (4) 78

**111.** $f(n)$ denotes the set of all factors of a natural number '$n$'. If $f(8)\cap f(20)=f(x)$, then the value of $x$ is ............

సహజ సంఖ్య '$n$' యొక్క అన్ని కారణాంకాల సమితిని $f(n)$ సూచించును.

$f(8)\cap f(20)=f(x)$ అయితే $x$ విలువ .....

(1) 12 (2) 20 (3) 4 (4) 8

**112.** If $(64)^x=\dfrac{1}{(256)^y}$, then $3x+4y=$

$(64)^x=\dfrac{1}{(256)^y}$ అయితే $3x+4y=$

(1) 0 (2) 1 (3) −2 (4) −1

**113.** Euclid and his gifted forerunners collected and systematized all the geometrical relations in a valuable treatise on Geometry, namely .......

(1) Meru-prastana
(2) Pascal triangle
(3) Kalpa
(4) The Elements

రేఖాగణితముపై యూక్లిడ్ సహజబుద్ధి కుశల శాస్త్రజ్ఞులైన అతని పూర్వీకుల రేఖాగణిత సంబంధాలన్నిటిని సేకరించి ఒక క్రమపద్ధతిలో అమర్చిన అమూల్య గ్రంథం పేరు ............

(1) మేరు-ప్రస్తార (2) పాస్కల్ త్రిభుజము

(3) కల్ప (4) ద ఎలిమెంట్స్

**114.** In a frequency distribution, if the lowest class interval is 25–29 and the last class interval is 75–79, then the range of the distribution is ............

ఒక పౌనఃపున్య విభాజనము యొక్క చిన్న తరగతి 25–29 మరియు చివరి తరగతి 75–79 అయిన పౌనఃపున్య విభాజనము యొక్క వ్యాప్తి ............

(1) 54.5 (2) 55 (3) 54 (4) 50

115. A school organized a supervised study for the slow learners by gifted children. The prime value developed among students is ........
(1) social value
(2) cultural value
(3) utilitarian value
(4) disciplinary value

'ఒక పాఠశాలలో ప్రతిభావంతులైన పిల్లలచే మంద అభ్యసకులకు పర్యవేక్షిత అధ్యయనం నిర్వహించారు". విద్యార్థులలో పెంపొందిన ముఖ్య విలువ .......
(1) సాంఘిక విలువ
(2) సాంస్కృతిక విలువ
(3) ప్రయోజన విలువ
(4) క్రమశిక్షణ విలువ

116. The prime use of microteaching is ...........
(1) immediate feedback helps to modify the presentation of a concept
(2) any number of children can be involved in the process
(3) a number of concepts can be taught at a time
(4) there is no time limit to develop the specified skills in one context

సూక్ష్మ బోధన ముఖ్య ప్రయోజనం .......
(1) సత్వర పరిపుష్టి భావన విశదీకరణలో మార్పు చేసుకోవడానికి వీలవుతుంది
(2) ఈ ప్రక్రియలో ఎంతమంది విద్యార్థుల నైనా ఒకేసారి చేర్చవచ్చు
(3) ఒకే సమయంలో అనేక భావనలు బోధించవచ్చు
(4) ఒకే సందర్భంలో నిర్దిష్ట నైపుణ్యాలు పెంపొందించడానికి కాల పరిమితి లేదు

117. "All right angles are congruent". This axiom was given by ...........
(1) Pythagoras
(2) Thales
(3) Euclid
(4) Heran

"అన్ని లంబ కోణాలు సర్వ సమానాలు". ఈ స్వీకృతాన్ని యిచ్చి నది .......
(1) పైథాగరస్
(2) థేల్స్
(3) యూక్లిడ్
(4) హెరాన్

118. "Student selects an appropriate formula to solve the given problem". This is the specification of the instructional objective of .........
(1) application
(2) skill
(3) understanding
(4) knowledge

"ఇచ్చిన సమస్యను సాధించడానికి విద్యార్థి సరియైన సూత్రాన్ని ఎన్ను కుంటాడు". ఇది ఈ బోధనా లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ .......
(1) వినియోగం
(2) నైపుణ్యం
(3) అవగాహన
(4) జ్ఞానము

119. "If two parallel lines are cut by a transversal, then the alternative angles are equal". The teaching method used to prove this is the ....

(1) project method

(2) synthetic method

(3) analytic method

(4) problem solving method

"రెండు సమాంతర రేఖలను ఒక తిర్యగ్రేఖ ఖండించినచో, ఏకాంతర కోణాలు సమానం" దీనిని నిరూపించడానికి ఉపయోగించే బోధనా పద్ధతి .....

(1) ప్రాజెక్ట్ పద్ధతి

(2) సంశ్లేషణ పద్ధతి

(3) విశ్లేషణపద్ధతి

(4) సమస్య పరిష్కార పద్ధతి

120. The biggest advantage of oral work in Mathematics is that ..........

(1) it provides mental confirmation of the information acquired

(2) it helps to review and revise learning

(3) it helps in orderly presentation of ideas

(4) it helps in measuring the speed and accuracy of mathematical calculations

గణితంలో మౌఖిక పని యొక్క అత్యంత ప్రయోజనం

(1) పొందిన జ్ఞానాన్ని మానసిక స్థిరీకరణ చేస్తుంది

(2) అభ్యసనను పునర్విమర్శ, పునస్సమీక్ష చేయడానికి సహాయ పడుతుంది

(3) ఆలోచనలను ఒక క్రమ పద్ధతిలో చెప్పడానికి సహాయ పడుతుంది

(4) గణిత ప్రక్రియలలో వేగం, కచ్చితత్వాన్ని మాపనం చేయడానికి సహాయ పడుతుంది

**121.** The resistance of an open electric circuit is ....................

(1) zero

(2) can't be predicted

(3) infinity

(4) negative

తెరిచి వుంచిన విద్యుత్ వలయం యొక్క నిరోధం.

(1) శూన్యం

(2) చెప్పలేము

(3) అనంతం

(4) ఋణాత్మకం

**122.** The skin affected by an antbite is usually washed with soap water to ..........

(1) clean the skin

(2) remove the bad smell

(3) neutralize the acetic acid

(4) neutralize the formic acid

సాధారణంగా చర్మంపై చీమకుట్టిన ప్రాంతాన్ని సబ్బు నీటితో కడగడానికి కారణం ............

(1) చర్మాన్ని శుభ్రపరచడానికి

(2) చెడు వాసనను తొలగించడానికి

(3) ఎసిటిక్ ఆమ్లమును తటస్థీకరించడానికి

(4) ఫార్మిక్ ఆమ్లమును తటస్థీకరించడానికి

**123.** If magnesium lost two electrons and oxygen gained two electrons, then the ions formed are ..........

మెగ్నీషియం రెండు ఎలక్ట్రానులను కోల్పోవడం, ఆక్సిజన్ రెండు ఎలక్ట్రానులను పొందడం జరిగినపుడు ఈ అయాన్‌లు ఏర్పడతాయి ............

(1) $Mg^{+2}, O^{+2}$

(2) $Mg^{-2}, O^{-2}$

(3) $Mg^{+2}, O^{-2}$

(4) $Mg^{-2}, O^{+2}$

**124.** 'Double decomposition' occurs when these chemicals react.

(1) Ammonia and hydrogen chloride

(2) Zinc and hydrochloric acid

(3) Iron sulphate and magnesium

(4) Potassium iodide and lead nitrate

ఈ రసాయనిక పదార్థాలు చర్య జరిపినపుడు ద్వంద్వ వియోగం జరుగుతుంది.

(1) అమ్మోనియా మరియు హైడ్రోజన్ క్లోరైడ్

(2) జింక్ మరియు హైడ్రోక్లోరిక్ ఆమ్లం

(3) ఐరన్ సల్ఫేట్ మరియు మెగ్నీషియం

(4) పొటాషియం అయొడైడ్ మరియు లెడ్ నైట్రేట్

125. One centimeter of the main scale is divided into 10 equal parts, on a vernier calliper. If 10 divisions of vernier scale equals 9 divisions of the main scale, then the value of 1 M.S.D. and least count of the instrument are (respectively) .....

(1) 0.1 cm, 0.01 cm

(2) 0.01 cm, 0.001 cm

(3) 0.01 cm, 0.1 cm

(4) 0.001 cm, 0.1 cm

వెర్నియర్ కాలిపర్స్‌లో 1 సెం.మీ. ప్రధానస్కేలు 10 సమభాగాలుగా విభజించబడింది. వెర్నియర్ స్కేలులోని 10 భాగాలు 9 ప్రధాన స్కేలు విభాగాలతో సమాన మైతే పరికరపు 1 ప్రధాన స్కేలు విభాగపు విలువ మరియు కనీసపు కొలతలు వరుసగా

(1) 0.1 సెం.మీ., 0.01 సెం.మీ.

(2) 0.01 సెం.మీ., 0.001 సెం.మీ.

(3) 0.01 సెం.మీ., 0.1 సెం.మీ.

(4) 0.001 సెం.మీ., 0.1 సెం.మీ.

126. If the relative density of the body is 2 and its weight in water is 10 gms, then its weight in air (in grams) is ............

ఒక వస్తువు సాపేక్షసాంద్రత 2 నీటిలో ఆ వస్తువు భారం 10 గ్రాములు అయితే గాలిలో వస్తువు భారం గ్రాములలో

(1) 5

(2) 15

(3) 20

(4) 30

127. The scale of an Aneroid barometer is calibrated into meters of ascent to use it as a/an ......

(1) altimeter

(2) hydrometer

(3) barometer

(4) gravity meter

అనార్ద్రభారమితి స్కేలును భూఉపరితలం నుంచి ఎత్తును తెలియ చేసే మీటర్లలో క్రమాంకనం చేసి, దానిని ఈ విధంగా వాడుకోవచ్చు

(1) ఆల్టీమీటరు

(2) హైడ్రోమీటరు

(3) భారమితి

(4) గురుత్వమాపకం

128. A person can jump higher on the moon than on earth, because ...........

(1) the moon is a satellite

(2) there is almost no atmosphere on the moon

(3) the value of '$g$' on the moon is less than that on the earth

(4) the value of '$g$' on the moon is more than that on the earth

'ఒక వ్యక్తి భూమి మీద కన్న చంద్రుని మీద ఎక్కువ ఎత్తు ఎగర గలడు' దీనికి కారణం

(1) చంద్రుడు ఒక ఉపగ్రహం

(2) చంద్రుని మీద వాతావరణం దాదాపుగా లేకపోవడం

(3) '$g$' విలువ భూమి మీదకన్న చంద్రుని మీద తక్కువ

(4) '$g$' విలువ భూమి మీదకన్న చంద్రుని మీద ఎక్కువ

129. One student uses a lens of focal length 50 cm and another uses a lens of focal length –50 cm. The nature of lens and its power used by each of them, respectively, are ........

(1) convex with power +2 diopters, concave with power –2 diopters
(2) convex with power –2 diopters, concave with power +2 diopters
(3) concave with power –2 diopters, convex with power +2 diopters
(4) concave with power +2 diopters, convex with power –2 diopters

ఒక విద్యార్థి 50 సెం.మీ. నాభ్యంతరమున్న కటకంను, మరియొక విద్యార్థి –50 సెం.మీ. నాభ్యంతరమున్న కటకాన్ని వాడినట్లయితే వారు ఉపయోగించిన కటక సామర్థ్యం కటక స్వభావాలు, వరుసగా

(1) +2 డయాప్టర్‌ల కుంభాకార కటకం, – 2 డయాప్టర్‌ల పుటాకార కటకం
(2) –2 డయాప్టర్‌ల కుంభాకార కటకం, + 2 డయాప్టర్‌ల పుటాకార కటకం
(3) –2 డయాప్టర్‌ల పుటాకార కటకం, + 2 డయాప్టర్‌ల కుంభాకార కటకం
(4) +2 డయాప్టర్‌ల పుటాకార కటకం, – 2 డయాప్టర్‌ల కుంభాకార కటకం

130. In stationary waves, the distance between the two consecutive points, which has a maximum amplitude of vibration is ............

స్థావర తరంగాలలో గరిష్టకంపన పరిమితి కలిగివున్న రెండు వరుస స్థానాల మధ్యదూరం .......

(1) $\frac{\lambda}{4}$ (2) $\frac{\lambda}{3}$

(3) $\lambda$ (4) $\frac{\lambda}{2}$

131. If the mass and force acting on a body are doubled, then its acceleration ............

(1) increases by 2 times
(2) increases by 3 times
(3) remains the same
(4) decreases

ఒక వస్తువు యొక్క ద్రవ్యరాశిని, దానిపై పనిచేసే బలాన్ని రెట్టింపు చేసినట్లయితే దాని త్వరణం, .......

(1) రెండురెట్లు పెరుగును
(2) మూడు రెట్లు పెరుగును
(3) మారదు
(4) తగ్గును

132. Identify the pair in which one doesn't match with the other.

(1) Basic – High-level language
(2) Compiler – Hardware
(3) 8 bits – 1 Byte
(4) Machine language – Assembler

ఈ క్రింది వానిలో ఒకదానితో మరొకటి సంబంధం లేని పదాలున్న జత .......

(1) బేసిక్ - ఉన్నత స్థాయి భాష
(2) కంపైలర్ - హార్డ్‌వేర్
(3) 8 బిట్లు - 1 బైట్
(4) యంత్రభాష - అసెంబ్లర్

**133.** Taxonomy is not useful in this regard.

(1) To identify the organism easily
(2) To understand the evolution of living beings
(3) To study the living things only
(4) To study changes in living things due to diseases

ఈ విషయంలో వర్గీకరణ శాస్త్రము ఉపయోగపడదు

(1) జీవిని త్వరగా గుర్తించడానికి
(2) జీవుల పరిణామ క్రమాన్ని అర్థం చేసుకోవడానికి
(3) జీవులను అధ్యయనం చేయడానికి మాత్రమే
(4) జీవులలో వ్యాధులవలన కలిగే మార్పులను అధ్యయనం చేయడానికి

**134.** If timber is needed for constructing a house, the tissue to be examined to test its strength is ............

(1) xylem
(2) chlorenchyma
(3) sclerenchyma
(4) collenchyma

ఒక గృహమును నిర్మించడానికి కలప అవసరమైనపుడు, దాని దృఢత్వం కోసం పరీక్షించవలసిన కణజాలం ............

(1) దారు కణజాలం
(2) హరిత మృదు కణజాలం
(3) దృఢ కణజాలం
(4) స్థూలకోణ కణజాలం

**135.** Due to injury, a person's blood vessel is cut open and the blood flow is not continuous but wave like. The blood vessel is ..........

(1) Artery
(2) Capillaries
(3) Aorta
(4) Coronary artery

ఒక వ్యక్తికి గాయంవలన రక్త నాళం తెగి, రక్తము ధార వలె కాక అలల వలె కారుచున్నది. ఆ రక్త నాళం

(1) ధమని
(2) రక్త కేశ నాళికలు
(3) మహా ధమని
(4) హృదయ ధమని

**136.** A farmer wants to cultivate a variety of tomatoes which ripen slowly and grow flowers differently coloured from their natural colours. The technique that can help him is .......

(1) cross-pollination
(2) genetic engineering
(3) mutation
(4) clonal selection

ఒక రైతు ఆలస్యంగా పండే టమాటాలు, సహజమైన వర్ణాలకు భిన్నమైన వర్ణాలు కలిగిన పుష్పాల నిచ్చే పంటలను సాగు చేయదలచాడు. అతనికి ఈ సాంకేతిక విజ్ఞానము సహాయపడును

(1) పరపరాగ సంపర్కము
(2) జన్యు ఇంజనీరింగ్
(3) ఉత్పరివర్తనము
(4) క్లోనల్ వరణము

137. These scientists are considered as 'Father' of some branches of Science.

(1) Birbal Sahani, W. Harvey, Nagarjuna
(2) Panchanan Maheswari, M. O. P. Ayyangar, Aristotle
(3) Aristotle, M. S. Swaminathan, H. G. Khorana
(4) Ronald Ross, Louis Pasteur, T. S. Venkataraman

ఈ శాస్త్రవేత్తలు విజ్ఞాన శాస్త్రములోని కొన్ని శాఖలకు 'పితామహులు'గా పరిగణించ బడ్డారు.

(1) బీర్బల్ సాహ్నీ, W. హార్వే, నాగార్జున
(2) పంచానన్ మహేశ్వరి, M. O. P. అయ్యంగార్, అరిస్టాటల్
(3) అరిస్టాటల్, M. S. స్వామినాథన్, H. G. ఖొరానా
(4) రోనాల్డ్‌రాస్, లూయి పాశ్చర్, T. S. వెంకటరామన్

138. A student observed an arthropod taking rest on the trunk of a tree. Its wings were kept parallel to the trunk of the tree. The living being is ...........

(1) butterfly (2) moth
(3) parrot (4) crow

ఒక చెట్టుకాండంపై విశ్రాంతి తీసుకుంటున్న ఆర్థ్రోపోడ్‌ను ఒక బాలుడు గమనించెను. దాని రెక్కలు చెట్టు కాండానికి సమాంతరంగా ఉన్నవి. ఆ జీవి

(1) సీతాకోకచిలుక
(2) మాత్
(3) రామచిలుక
(4) కాకి

139. One of the following is not a characteristic feature of animals.

(1) Shape
(2) Size
(3) Apical dominance
(4) Growth

క్రింది వానిలో ఒకటి జంతువుల లక్షణం కాదు.

(1) ఆకారము
(2) పరిమాణము
(3) అగ్రాధిక్యత
(4) పెరుగుదల

140. Identify the true statements regarding unisexual flowers.

A) Both androecium and gynoecium are present
B) Either androecium or gynoecium is present
C) Cross pollination takes place
D) Flowers which have only androecium cannot produce fruits

ఏకలింగ పుష్పాలకు సంబంధించి సరైన దానిని గుర్తించుము.

A) కేసరావళి, అండకోశములను కలిగి ఉంటాయి
B) కేసరావళిని గాని, అండకోశమునుగాని కలిగి ఉంటాయి
C) పరపరాగ సంపర్కము జరుగును
D) కేసరావళిని మాత్రమే కలిగియున్న పుష్పాలు ఫలములను ఇవ్వలేవు

(1) C) and D)
(2) A), C) and D)
(3) A) and B)
(4) B), C) and D)

141. One of the following is correct regarding ORS.
(1) Should be given to patients only once in a large quantity
(2) This is necessary to improve the condition of a sunstroke victim
(3) This can be stored
(4) Add 4 spoons of salt and a pinch of sugar to water

ORS కు సంబంధించి క్రింది వానిలో ఒకటి సత్యము
(1) అధిక మొత్తంలో ఒక్కసారే రోగికి ఇవ్వాలి
(2) వడదెబ్బ తగిలిన వారి పరిస్థితిని మెరుగు పరచడానికి ఇది తప్పని సరిగా అవసరము
(3) దీనిని నిల్వ ఉంచవచ్చు
(4) నాలుగు స్పూన్ల ఉప్పు, చిటికెడు పంచదారలను నీటికి చేర్చాలి

142. A drunkard, after consuming more alcohol, loses balance while walking. This is due to the nonfunctioning of this part of body temporarily.
(1) Cerebellum
(2) Cerebrum
(3) Forebrain
(4) Big brain

అధికముగా మద్యమును సేవించిన ఒక త్రాగుబోతు నడచు నప్పుడు తూలుతాడు. దీనికి కారణం అతని శరీరంలోని ఈభాగం సరిగ్గా పని చేయక పోవడమే.
(1) అనుమస్తిష్కము
(2) మస్తిష్కము
(3) ముందు మెదడు
(4) పెద్ద మెదడు

143. The diseases that are caused by viruses in human beings are .....
(1) amoebiasis, Cholera, Whooping cough
(2) goitre, Fluorosis, Critinism
(3) hepatitis, Encephalitis, Measles
(4) plague, Leprosy, Tetanus

వైరస్‌ల చే మానవులకు కలుగు వ్యాధులు ............
(1) అమీబయాసిస్, కలరా, కోరింతదగ్గు
(2) గాయిటర్, ఫ్లోరోసిస్, క్రిటినిజం
(3) హెపటైటిస్, మెదడు వాపువ్యాధి, తట్టు వ్యాధి
(4) ప్లేగు, కుష్టు, ధనుర్వాతం

144. Examples of carnivore and omnivore respectively are ............
(1) bear, cat
(2) jungle cat, fox
(3) tiger, sparrow
(4) human being, crow

మాంసాహారులకు, సర్వభక్షకాలకు ఉదాహరణలు వరుసగా ............
(1) ఎలుగుబంటి, పిల్లి
(2) అడవిపిల్లి, నక్క
(3) పులి, పిచ్చుక
(4) మానవుడు, కాకి

145. The main aim of providing practical work in science to students is ......
(1) to make them learn new concepts in science
(2) to inculcate process skills inherent in science
(3) to inculcate social values among children
(4) to avoid indiscipline by developing respect towards work

విద్యార్థులకు ప్రాయోగిక పనిని కల్పించడంలో గల ప్రధాన ఉద్దేశ్యం .............
(1) విజ్ఞాన శాస్త్రంలో క్రొత్త భావనలను వారు నేర్చుకొనేలా చేయుట
(2) విజ్ఞాన శాస్త్రంలో ఇమిడి ఉన్న ప్రక్రియా నైపుణ్యాలను ప్రవేశ పెట్టుట
(3) విద్యార్థులలో సాంఘిక విలువలను ప్రవేశపెట్టుట
(4) పని పట్ల గౌరవం పెంపొందించడం ద్వారా క్రమశిక్షణా రాహిత్యాన్ని నిర్మూలించుట

146. In continuous comprehensive evaluation (CCE), the term 'comprehensive' implies ..........
(1) estimation of a child's development and progress in both theory and practical exams
(2) assessing the progress in both scholastic and the co-scholastic aspects of a student's growth and development
(3) total evaluation of an individual at all levels of his academic achievement
(4) evaluation of the total subject matter of a unit

నిరంతర సమగ్ర మూల్యాంకనం (CCE) లోని పదము 'సమగ్ర' అనగా .............
(1) విద్యార్థి యొక్క సైద్ధాంతిక మరియు ప్రామాణిక పరీక్షల లోని అభివృద్ధి మరియు ప్రగతిని అంచనా వేయుట
(2) విద్యార్థి యొక్క పెరుగుదల, వికాసములో విద్యా సాధనకు సంబంధించిన మరియు సహ విద్యా అంశాల సాధనకు సంబంధించిన ప్రగతిని అంచనా వేయుట
(3) వ్యక్తియొక్క విద్యాసాధనలోని అన్ని స్థాయిలను కలిపి మొత్తంగా మూల్యాంకనం చేయుట
(4) ఒక యూనిట్‌లోని సబ్జక్టుకు సంబంధించిన మొత్తం విషయాన్ని మూల్యాంకనం చేయుట

147. The best psychological premise for science is .............
(1) abstract to whole
(2) whole to parts
(3) abstract to concrete
(4) concrete to abstract

విజ్ఞాన శాస్త్రము మనోవిజ్ఞాన శాస్త్రపరంగా ఈ విధంగా కొనసాగుతుంది .............
(1) అమూర్త స్థితి నుండి సామన్యానికి
(2) మొత్తం నుండి విభాగాలకు
(3) అమూర్త స్థితి నుండి మూర్త స్థితికి
(4) మూర్త స్థితి నుండి అమూర్త స్థితికి

148. One of the following is not related to aims of teaching.

(1) Aims are fully and completely achievable.

(2) The school as well as society are responsible for their achievement.

(3) Aim is the answer to the question why a subject is to be taught.

(4) It is a general declaration which gives direction to a teaching programme.

ఈ క్రింది వానిలో ఒకటి బోధనా ఉద్దేశ్యాలకు సంబంధించినది కాదు.

(1) ఉద్దేశ్యాలు పూర్తిగా, మొత్తంగా సాధింపగలిగినవి

(2) ఉద్దేశ్యాల సాధనకు పాఠశాల, సమాజం రెండూ బాధ్యులే

(3) ఉద్దేశ్యం అనేది ఒక విషయాన్ని ఎందుకు బోధించాలి అనే ప్రశ్నకు సమాధానం

(4) బోధానా కార్యక్రమానికి దిశానిర్దేశం చేసే ఒక సాధారణ ప్రకటన

149. Student uses the materials and tools in a proper way. This aspect belongs to ..........

(1) collection and preservation skills

(2) observation skills

(3) manipulative skills

(4) dissection skills

విద్యార్థి, సామగ్రిని మరియు పరికరాలను సరైన విధానములో ఉపయోగించును. ఇది దీనికి సంబంధించినది.

(1) సేకరణ మరియు భద్రపరచు నైపుణ్యాలు

(2) పరిశీలనా నైపుణ్యాలు

(3) హస్త లాఘవ నైపుణ్యాలు

(4) ఛేదనా నైపుణ్యాలు

150. Overhead projector is more convenient because ........

(1) the operation of a projector is quick and there is no need to change the slide

(2) it consumes less electrical energy and needs no assistant to operate the projector

(3) teacher can use it simultaneously while teaching

(4) the picture clarity is more than that of any other projector

ఓవర్‌హెడ్ ప్రొజెక్టర్ ఎక్కువ అనుకూలమైనది. ఎందుకంటే

(1) స్లైడును మార్చనవసరం లేకుండా వేగంగా ప్రొజెక్టరును ఉపయోగించవచ్చు

(2) తక్కువ విద్యుత్ శక్తి వినియోగం ఉంటుంది మరియు ప్రొజెక్టరును ఎవరి సహాయం లేకుండా ఉపయోగించవచ్చు

(3) ఉపాధ్యాయుడు బోధన జరుపుతూనే దీనిని ఉపయోగించవచ్చు

(4) మిగతా ప్రొజెక్టరులలో కంటే చిత్రము ఎక్కువ స్పష్టంగా ఉంటుంది